


వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 11 ఫిబ్రవరి 2023

## వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**వాల్‌పోస్టర్ల ఆవిష్కరణలో ఎమ్మెల్యే మేడా**

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ప్రసిద్ధి చెందిన అత్తిరాల త్రేతేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన అత్తిరాల బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మందరం వెంకటసుబ్బారెడ్డి, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెల వేణుగోపాల్‌రెడ్డి, వెలగచర్ల గంగిరెడ్డి, పాలగిరి మల్లికార్జునరెడ్డి, స్థానిక సర్పంచ్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అత్తిరాలలో శివరాత్రి వేళ రుద్రాభిషేకాలు**

పవిత్ర అత్తిరాల పుణ్యక్షేత్రంలో 18న ప్రముఖ వేదపండితుల నేతృత్వంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించేందుకు నిర్వాహకులు రంగం సిద్ధం చేశారు. సాయంత్రం వేదపారాయణ జరుగుతుందని తెలిపారు.

# మట్టి త్రవ్వేందుకు కొండకు చిల్లు ?

**ఇష్టానుసారంగా గ్రావెల్ త్రవ్వకాలు! - కొండను చదును చేసి నిర్మాణాలు...**

**పట్టించుకోని రెవిన్యూ అధికారులు - చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న క్రిందిస్థాయి సిబ్బంది**

బద్వేలు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన కొండలు, చెరువులు, గుట్టలు, కుంటలను ఏమీ చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ బద్వేలులో మాత్రం వాటిని కనుమరుగయ్యేలా చేస్తున్నారు. పట్టణంలోని సిద్ధవటం రోడ్ చెన్నంపల్లె గ్రామ సర్వే నెంబర్ 1581 లో ఉన్న కొండను చదునుచేసి గ్రావెల్ త్రవ్వకాలు ముమ్మరం చేశారు. మహమ్మద్ కాలని, ఐలమ్మ కాలనీ, సాయి నగర్‌కు మధ్యలో ఉన్న పెద్ద కొండకు చిల్లు పెట్టారు. నిత్యం జేసీబీల ద్వారా గ్రావెల్ త్రవ్వకోవడమే కాకుండా అక్కడక్కడా చదును చేస్తూ చిన్న చిన్న రూములు వేసుకుంటూ ఆక్రమించుకుంటున్నారు. ఇలా కొండను త్రవ్వేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారో తెలియదు కానీ ఇష్టానుసారంగా కొండను లేకుండా చేయాలనే ప్రయత్నం ముమ్మరంగా చేస్తున్నారు. ఒకప్పుడు కొండల జోలికి వెళ్ళాలంటేనే భయపడే అధికారులు వాటిలో పట్టాలు ఇవ్వాలన్నా ఉన్నతాధికారుల ఆదేశాలు ఉండవలసి ఉన్నప్పటికీ నేడు కబ్జాదారులు ఇష్టానుసారంగా త్రవ్వకాలు జరుపుకుతున్నా ఏ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రధానంగా రెవిన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు సైతం కూడా ఎటుపోతే మాకెందుకులే అన్నట్లు ఉన్నారు తప్ప వాటిపై నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపి గ్రావెల్ ఎందుకు తీస్తున్నారని ఎక్కడే గానీ బయటపెట్టిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే సందట్లో సడేమియా అన్నట్లుగా కొండను చదును చేసుకుంటూ వెళుతుంటే రూములు వేసుకుంటూ ఆక్రమించుకుంటూ ప్లాట్ల రూపంలో నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. బద్వేలు అంటేనే కబ్జాలకు అడ్డా అనేది గడిచిన ఉప ఎన్నికల్లో అధికారి నుండి ఉన్నతాధికారుల వరకూ, ఎమ్మెల్యే నుండి మంత్రి వరకూ ఇక్కడ జరిగిన తంతు అంతా ప్రజలు వివరించారు. ముఖ్యంగా ఉప ఎన్నికల్లో మంత్రులకు బద్వేలులో జరుగుతున్న కబ్జాలపై వివరించడంతోనే బద్వేలులో కబ్జాలు రాష్ట్ర స్థాయిలో తెలిశాయి. ఇలా కొండలు, గుట్టలు, చెరువులపై కబ్జాదారులు కన్నేసి ఆక్రమించడానికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని కొంత మంది చర్చించుకుంటున్నారు. గ్రావెల్ త్రవ్వుకునేందుకు అనుమతులు ఉన్నాయో, లేవో తెలియదు కానీ గ్రావెల్ మాటున కబ్జాలు జరగడమేగాక గ్రావెల్‌ను కూడా పక్కదారి పట్టించి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా కొండలకు చిల్లు పెట్టడం అనేది చాలా దురదృష్టకరం అని ప్రకృతి ప్రేమికులు తెలుపుతున్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వాటిని ఎప్పటికీ అలాగే ఉంచడం వల్ల భవిష్యత్తులో వాటి అవసరాలు ఎంతో ఉంటాయని తెలిసి కూడా మొత్తం త్రవ్వకాలు మొదలుపెట్టారంటే ఇంత కన్నా మరొక దయనీయమైన పరిస్థితి ఉండదని పలువురు మండి పడుతున్నారు.



కొండకు చిల్లు పెట్టిన దృశ్యం, కొండను త్రవ్వేందుకు ఏర్పాటుచేసిన జేసీబీలు.

## డైలీ ఫైనాన్స్ యజమానులకు చిరువ్యాపారులు, యువతే టార్గెట్...!

**-నూటికి వడ్డీ 6రూపాయలు పైమాటే....!!**

**-ఇన్‌కమ్ టాక్స్ లేని దర్జా వ్యాపారం వీరిదే.....!!!**

రాయచోటి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో రోజురోజుకు డైలీ ఫైనాన్స్ వ్యాపారులు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారు. ఏ వ్యాపారం చేయాలన్నా ప్రభుత్వం లేదా పంచాయతీ లేదా మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరి కానీ, రాయచోటి పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా డైలీ ఫైనాన్స్ వ్యాపారులు కొనసాగిస్తున్నారు. వడ్డీ వ్యాపారం చేయాలంటే అన్ని షరతులు ప్రభుత్వానికి నివేదించి ప్రభుత్వం అనుమతితో వడ్డీ వ్యాపారాలు చేయాల్సి ఉంది. ప్రభుత్వం అనుమతి తీసుకుని వ్యాపారం చేస్తే ప్రభుత్వానికి టాక్స్ చెల్లించాల్సి ఉంటుందని భావించి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి గుట్టుచప్పుడు కాకుండా వడ్డీ వ్యాపారాలు చేస్తున్నారు. ఇలా అక్రమ వ్యాపారాలు చేస్తూ అనేక రకాల వడ్డీలు వసూలు చేస్తూ ఏడాది తిరగకుండా కోటీశ్వరులు అవుతున్నారంటే ఏ విధంగా ప్రజలను దోచుకుంటున్నారో అర్థమవుతోంది. గతంలో వడ్డీ వ్యాపారం గ్రామీణ ప్రాంతాలలో అక్కడక్కడ జరిగేది. అయితే ప్రస్తుతం రాయచోట పట్టణంలో డబ్బులు వసూలు చేసే సమయంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకి శృతిమించాయి. వడ్డీలకు తీసుకున్న రుణ గ్రస్తులను మానసిక ఒత్తిడికిగురి చేస్తూ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చేసుకుంటున్నారు. వీరు చిరు వ్యాపారులు, రోజు కూలీలు, టీ స్టాళ్ళు, పెయింట్ కూలీలు, భవన కార్మికులు, యువతను లక్ష్యంగా చేస్తూ వడ్డీ వ్యాపారం దందా కొనసాగిస్తుంటారు. ఒకసారి ఎవరైనా అప్పు తీసుకుని వీరి చేతిలో పడితే అంతే వారు విధించే అధిక వడ్డీలకు జన్మంతా ఊడిగం చేసిన వారి రుణం తీరదు. రోజు వడ్డీ, వారం వడ్డీ, నెల వడ్డీ అంటూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఈ దందా కొనసాగిస్తున్నారు. ఫైనాన్స్ ఇయర్ లు తక్కువ పెట్టుబడులతో మొదలుపెట్టి నూటికి ఆరు రూపాయలు చొప్పున డైలీ ఫైనాన్స్‌కు ఇవ్వడం ఇలాంటి వ్యాపారంతో నాలుగైదు సంవత్సరాల్లోనే కోట్లకు పడగలెత్తుతున్నారంటే పేదల వద్ద ఎంత సొమ్మును పీడించు గుంజుతున్నారో అర్థం అవుతుంది. పేదోళ్ల తీసుకున్న సొమ్ముకు రెండు నుంచి మూడు వంతులు ఎక్కువగా వసూలు చేసి పేదల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారు. మేము ఇక కట్టలేమని ఎవరైనా ఎదురు తిరిగితే వాళ్ల వద్ద తీసుకున్న ఖాళీ సంతకం కాగితంపై అంచ్చిన సొమ్ముకు మూడింతలు పైనే రాసి కోర్టుకు వెళ్తారేమో అనే భయంతో మారు మాట్లాడకుండా లబ్దిదారులు డబ్బును కడుతున్నారు. తమ వద్ద ఖాళీ కాగితంపై సంతకం ఉందని అలుసుతో అసభ్యంగా పిలవడం ఇంట్లోకి వెళ్లకుండా రోడ్డుపై నుండే పెద్దగా బండి హారం మోగించడంతో ఏమి జరుగుతుందోనని ఇళ్ల నుంచి బయటకు వచ్చి చూసిన కుటుంబీకుల వద్ద రుణగ్రస్తులు చిన్న తనముతో తలదించుకుని ఇంట్లోనికి వెళ్లే పరిస్థితి ఎదురవుతుంది. వీధిలో ఉన్న ఇతర కుటుంబాలు నిద్రించే సమయంలో పెద్ద కేకలు వేయడం జరుగుతుంది. ఇబ్బంది ఎందుకు పెట్టాలని ఇంకిత జ్ఞానం ఫైనాన్స్ లేకపోవడం విచారకరం. వీరు రాత్రి పగలు సమయం తేడా లేకుండా రాత్రి 10 గంటల సమయంలో వచ్చి ఇబ్బంది పెట్టడం అమానుషమని స్థానికులు అంటున్నారు. అటువంటి ఫైనాన్సర్లకు ఇన్‌కమ్‌టాక్స్ ఎందుకు ఉండదో అర్థము కాని ప్రశ్నగా మిగిలిపోయిందని విద్యావేత్తలు మేధావులు అంటున్నారు. డైలీ ఫైనాన్స్ చేయడంలో టీచర్‌లు ఉన్నారు. అలాగే అనేకమంది లైసెన్స్ లేని చిట్స్ మరియు ఫైనాన్స్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా విశేషంగా ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వీరు లాభార్జన ధ్యేయంగా డైలీ ఫైనాన్స్ చేస్తున్నారు. ఇటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పలేరు. ఎక్కువ శాతం ఉపాధ్యాయులే రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారనేది బాహాటంగా వినపడుతుంది. కష్టపడకుండా తక్కువ పెట్టుబడితో పేదల ప్రాణాలతో చెలగాటం ఆడే ఇటువంటి వ్యాపారాలకు చెక్ పెట్టాలంటూ పోలీస్ యంత్రాంగం రహస్యంగా డైలీఫైనాన్స్ ఇయర్స్ ను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే అలాగే వారు చేస్తున్న వ్యాపారానికి ఎలాంటి అనుమతి లేదు. కాబట్టి వారిచే ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఈ వ్యాపారంలో ప్రభుత్వ యంత్రాంగం స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే..



## ప్రభుత్వానికి పట్టుకొమ్మలు గృహసారధులు

**ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి**



వీరబలి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త

వైసిపి పార్టీకి పట్టుకొమ్మలు గృహసారధులని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం వీరబల్లి మండలంలో నూతనంగా ఎంపిక చేసిన గృహసారధులు, కన్వీనర్‌లకు పార్టీ ఎంపిటిసిలు సర్పంచ్‌లు, స్థానిక నాయకులుకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్టీకి రథసారధులు, వాలంటీర్లు, గృహ సారధులని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశబెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షనాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. రైతుల బాంధవుడు, ప్రజల ఆశాజ్యోతి రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగనన్నను ప్రజలు దీవించాలని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ అమర్‌నాథరెడ్డి తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీని బలోపతం చేస్తూ పార్టీ విజయం కోసం కృషి చేయాలని రాజంపేట నియోజకవర్గం పరిశీలకులు కృష్ణమూర్తి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, మండల వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి, విఆర్ వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ సభ్యులు శివరామయ్య, వైసిపి సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖకు సంబంధిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయ్‌రామరాజు**

కడప, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

శుక్రవారం నీటిపారుదల శాఖ కు సంబంధించి భూసేకరణ పనులపై తన చాంబరులో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి విజయ్ రామ రాజు మాట్లాడుతూ రాజోలి ప్రాజెక్టు, జి ఎన్ ఎస్ ఎస్, హెచ్ ఎం ఎస్ ఎస్, అలవలపాడు లిఫ్ట్ ఇరిగేషన్, గిడ్డంగి వారి పల్లి రిజర్వాయర్, మైక్రో ఇరిగేషన్ సంపులు పనులపై సమీక్షించి వాటికి సంబంధించిన భూసేకరణ పనులను నిర్దేశించిన సమయంలో గా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ, జిఎన్ఎస్ఎస్ ఎస్. ఈ. మల్లికార్జున రెడ్డి, టిజిపి ఎస్.ఈ. శారదా, వెంకట్రామయ్య, స్పెషల్ కలెక్టర్లు, ఎస్. డి.సి.లు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో.. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**స్ట్రాంగ్ రూముల పరిశీలన - రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ సూచన**



కడప, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ విజయ్ రామరాజు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు విడుదలయిన నేపథ్యంలో.. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి 5 స్థానాలకు గాను ఎన్నికల నిర్వహణకు ఈ నెల 9న ఎన్నికల కమీషన్ ప్రెస్ రిలీజ్ విడుదల చేసిందని.. అదే రోజు నుండి జిల్లాలో ఎన్నికల నియమనిబంధనలు (ఎన్నికల కోడ్) అమలులోకి వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా.. నిర్భయంగా, సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల జాబితాకు సంబంధించి నివేదికను అనంతపురం జిల్లా కలెక్టర్‌కు పంపించాల్సి ఉన్న నేపథ్యంలో.. ఇప్పటికే విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం 1400 లకు మించి ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లలో ఒక్కో ఆక్సీలరీ పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రకారంగా జిల్లాలో ఏడు పోలింగ్ స్టేషన్లకు అదనపు పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసుకునేందుకు గాను సంబందిత తహశీల్దార్ల నుండి ప్రపోజల్స్ వచ్చాయన్నారు. అందులో భాగంగా.. పులివెందుల నుండి నాలుగు, ప్రొద్దుటూరు నుండి ఒకటి పోలింగ్ స్టేషన్ల చొప్పున మొత్తం ఐదు పోలింగ్ స్టేషన్లను లొకేషన్ మార్పు కోరుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి ప్రపోసల్స్ రావడం జరిగిందన్నారు. అలాగే కడపలో నాలుగు పోలింగ్ స్టేషన్లలో అక్షర దోషాలను సవరణ కోసం.. అనంతపురం జిల్లా కలెక్టర్‌కు నివేదికలు పంపడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ సాయంత్రం వరకు వచ్చే ఓటరు నమోదు దరఖాస్తులను మాత్రమే స్వీకరించబడుతాయన్నారు. అనంతరం వాటిని పరిశీలించి ఓటింగ్ నాటికి తుది జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. అందులో కూడా ఆన్ లైన్ ద్వారా వచ్చే దరఖాస్తులను మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలయిన నాటి నుండి మోడల్ కోడ్ అమలులోకి వచ్చిందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆయా పార్టీల నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ల వద్ద అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించడంతో పాటు, సున్నితంగా వ్యవహరించాలన్నారు.

**స్ట్రాంగ్ రూముల పరిశీలన**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు.. శుక్రవారం కలెక్టరేట్ లోని ఈవిఎం గోడౌన్ల (స్ట్రాంగ్ రూమ్)ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈవీఎంల స్థితి, లోపాలు ఏమైనా ఉన్నాయా.. అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర గౌడ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివారెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం.మల్లికార్జున (వైసీపీ), ఈ.జనార్ధన్ (తెదేపా), నీలి శ్రీనివాస రవు (కాంగ్రెస్), కామగదానం, సగిలి గుర్రప్ప (బీఎస్పీ), డి.దస్తగిరి (బిజెపి), ఎల్.సుబ్బారెడ్డి (సీపీఐ) తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా బార్లలో మద్యం విక్రయాలు

**- వేకువజాము నుంచే బార్లలో గ్లాసుల గలగల**

**- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**



ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులో నిబంధనలకు విరుద్ధంగా బార్లలో మద్యం విక్రయాలు జరుపుతున్నారు. వేకువ జామునుంచే బార్లలో గ్లాసుల గల గలలతో పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. కాగా పట్టణంలో ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారనేది ప్రజల వాదన. వివరాల్లోకి వెళ్తే.. వాణిజ్య కేంద్రంగా పేరు గడించిన ప్రొద్దుటూరు పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేకువ జామునే బార్లను తెరిచి మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర సీఎం జగన్ తన ప్రజా సంకల్ప యాత్రలో మద్యపాన నిషేధం చేస్తామని ఆ దిశగా మద్యం ప్రియులకు రేట్లు పెంచి షాక్ తగిలే విధంగా ఆయన విధానాలు అమలు చేస్తుంటే మరో పక్క ప్రొద్దుటూరులో 24 గంటలు మద్యం అమ్మకాలు కొనసాంచడం చూస్తుంటే ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందేమోనన్న అనుమానం వ్యక్తం అవుతోంది. దీనికి కూడా ఉదాహరణలు లేకపోలేదు. ఇప్పటికే పలు ప్రచార మాధ్యమాల్లో వార్తలు వచ్చిప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆ కోవకే వస్తుంది. కొత్త బార్ల వేలం తరువాత ఇది మరింత శృతి మించిందని చెప్పవచ్చు. సీఎం సొంత జిల్లాలోనే నిబంధనలకు విరుద్ధంగా మద్య విక్రయాలు మద్యం విక్రయాలు జరుగుతండడం అధికారుల పనితీరుకు పరాకాష్ట. దీని వల్ల కూలి పనులకు వెళ్లేవవారు బార్లలో మద్యం సేవించి పనులకు వెళ్లకుండా మత్తులో తేలుతుండడం గమనార్హం. అడపాదడపా మీడియాలో కథనాలు వచ్చినప్పుడు అధికారులు తామున్నామంటూ ఉనికి చాటుకునేందుకు తనిఖీలు చేసినట్లు, కేసులు రాసినట్లు చెప్పుకోవడం మినహా నిబంధనలు అమలు చేయని బబార్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని బార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కల్యాణమస్తు, షాది తోఫా పథకం ప్రారంభం

**జిల్లాలో మొదటి విడతగా 257 జంటలకు రూ.2.20 కోట్లు మంజూరు**



కడప, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం ఆర్థిక సాయాన్ని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా బటన్ నొక్కి మొదటి విడత వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ పథకం లబ్ధిని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి.. సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్, డీఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్, ఎస్డీసి రామ్ మోహన్ లు హాజరయ్యారు. ఈ పథకానికి సంబంధించి వైఎస్ఆర్ జిల్లాలో గత ఏడాది అక్టోబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 31 మధ్య కాలంలో వివాహం చేసుకున్న అర్హులైన 257 జంటలకు రూ. 2,20,10,000 లను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ప్రస్తుతం గతేడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 మధ్య వివాహాలు చేసుకుని, అర్హత ఉన్న వివిధ వర్గాలకు చెందిన యువతులకు ఆర్థిక సాయాన్ని అందివ్వడం జరిగింది. రాష్ట్రంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను అమలు చేస్తూ.. ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో ఆయా సంక్షేమ శాఖల అధికారులు, లబ్ది పొందిన వధూవరులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అంతర్‌రాష్ట్ర సైబర్ నేరగాళ్లు అరెస్ట్

**- ఆధార్ కార్డుతో నకిలీ వేలిముద్రలు సృష్టించి ప్రజల ఖాతా నుంచి సొమ్ము కాజేస్తున్న నిందితులు**

**- దేశంలోని పలు రాష్ట్రాల్లో 440 నేరాలు చేసిన కేటు గాళ్లు**

**- బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి**

**- విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

కడప క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

ఇటీవల కాలంలో జిల్లాలోని కొంత మంది ప్రజలు తమ బ్యాంకు ఖాతా నుంచి వారికి తెలియకుండా నగదు మాయం అవుతోందని చేసిన ఫిర్యాదుల్లో కడప సైబర్ పోలీసులు పురోగతిని సాధించారు. ఇరువురు అంతర్‌రాష్ట్ర నేరస్థులు ఉత్తరప్రదేశ్ గరఖ్‌పూర్‌కు చెందిన వికాస్ అలియాస్ విక్కీ అలియాస్ సుజిత్, అజాంగర్ జిల్లా, ఇస్మాయిల్‌పూర్ గ్రామానికి చెందిన అక్షయ్ యాదవ్ అనే ఇరువురిని పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. శుక్రవారం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేటుగాళ్ల మోసాలు చేసిన విధి విధానాలను ఈ సందర్భంగా ఆయన మీడియాకు వివరించారు. ఆధార్ కార్డు అనుసంధానంగా ఉన్న వేలిముద్రలను నకిలీ సృష్టించి జనాల బ్యాంక్ అకౌంట్ నుంచి వారికి తెలియకుండా నగదు కాజేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో సుమారు 440 ఈ తరహా నేరాలకు వీరు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. గత ఏడాది అక్టోబరు 28న చిన్నచౌకు పరిధిలోని పక్కీరుపల్లెకు చెందిన రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి తన అకౌంట్‌లో నుంచి జూన్ 21 నుంచి జూన్ 29 వరకు డబ్బులు పోయినట్లు చిన్నచౌకు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు తన ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ తుషార్ డూడి నేతృత్వంలో సైబర్ క్రైం సీఐ శ్రీదర్‌నాయుడు, చిన్నచౌకు సీఐ శ్రీరాం శ్రీనివాస్, ఎస్సైలు మధు మల్లేశ్వర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి వారి సిబ్బంది రవికుమార్, శ్రీనివాసులు ఈ కేసులో ఒక ప్రత్యేక టీంగా ఏర్పడి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్‌పూర్ జిల్లాలోని సమాచారం సేకరించి మొదటగా గత నెల 22వ తేదీన కేసులో ప్రధాన సూత్రధారి అయిన శేష్‌నంత్ విశ్వకర్మ అలియాస్ శేష్‌నంత శర్మ అనే అతన్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉన్న వికాస్, అక్షయ్‌లను రాబడిన సమాచారం మేరకు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రజలు తమ ఆధార్ సంబంధిత వివరాలు గోప్యంగా ఉంచుకోవాలని, బ్యాంక్ ఉద్యోగులకు తప్ప మరెవరికి వాటి వివరాలను తెలపవద్దని యూఐడీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో బయోమెట్రిక్ వివరాలు అనుసంధానం చేసుకోవాలి తప్ప ఎవరికీ ఆధార్ వివరాలు తెలపవద్దన్నారు. బాధితులుంటే సంబంధిత పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయాలని వారికి తప్పక న్యాయం చేస్తామని ఎస్పీ ఈ సందర్బంగా తెలిపారు. ఈ అంతర్ రాష్ట్ర మోసగాళ్లను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఏఎస్పీ తుషార్‌డూడి, చెంచుబాబు, శ్రీధర్‌నాయుడు, సీఐ, ఎస్సైలను అభినందించడం జరిగిందన్నారు. ముద్దాయిలను కోర్టులో హాజరుపరుస్తామన్నారు.



## రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన వైసిపి ప్రభుత్వం

**టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి**

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని వర్గాలను జగన్ ప్రభుత్వం మోసం చేస్తోందని, సంక్షేమం పేరతో రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టేశారని టిడిపి ఇంచార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కొంపల పుల్లన్న వీధిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అన్యాయానికి, అక్రమాలకు గురవుతుంటే చూసి తట్టుకోలేకనే లోకేశ్ 400ల రోజులు 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయాలన్న సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. చంద్రబాబు కొంత మెత్తగా ఉంటారు లోకేశ్ మాత్రం అలా కాదని, అవినీతి పరుల తాట తీస్తారన్నారు. మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. జగన్ ప్రభుత్వం పై అలుపెరగకుండా పోరాటం చేస్తున్నామని అది అంతిమ దశకు చేరుకుందన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెదేపా 160 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, టీఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, రాజుపాలెం మండలం కన్వీనర్ ధని రెడ్డి విశ్వనాథరెడ్డి, పల్లా అంజి బాబు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, వెలవలి పద్మనాభరెడ్డి, మేరువ మూర్తి, కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, లీగల్ సెల్ జిల్లా సెక్రెటరీ వినోద్ కుమార్, ప్రొద్దుటూరు నియోజకవర్గం బి సీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, సుర సుర శ్రీనివాసులు, 9వ వార్డు కరీముల్లా, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేసిన ప్రభుత్వం

### - రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో పుత్తా

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని మాచనూరు గ్రామ పంచాయతీలోని చౌటపల్లె గ్రామంలో శుక్రవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లను బిగించడం పట్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలపై చెత్తపన్ను విధించి ఇబ్బందులకు గురి చేశారని నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుడిని సైతం అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు అంకిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చెంద్రాయుడు, అన్నమయ్య పాల్గొన్నారు.

## పేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదరికమే అర్హతగా కులాలకు, పార్టీలకు అతీతంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని డిసిఎస్ ఆర్ కాలనీలో శుక్రవారం కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి రాచమల్లు రమాదేవి టీచర్స్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నవరత్నాల్లాంటి పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని ప్రతి ఇంటికి సుమారు 70 వేలనుండి రెండు లక్షల వరకు పైగా ఆర్థికంగా లబ్ది చేకూరిందని, కాలనీలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని పరిష్క రించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి, టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్, పదో వార్డ్ మెంబర్ సబిరా హుస్సేన్, ముక్తియ అబ్దుల్, మహబూబ్ ఖాన్,జాఫర్, గౌస్, అన్వర్ భాష,ఖలీల్, రాముడు, వెంకటసుబ్బయ్య, వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నిరాహారదీక్షను జయప్రదం చేయండి

### అప్పర్‌భద్ర నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

చావు తప్పి కన్ను లొట్ట పోయిన చందంగా అరా కొరా నీటితో తాగుతూ వ్యవసాయం చేస్తూ రాయలసీమ ప్రజలు బతుకుతూ ఉంటే అప్పర్ భద్ర ప్రాజెక్టు రాయలసీమ ప్రజల నెత్తిన కట్టి ఆ కొద్దిపాటి నీటిని రాకుండా చేసి ఈ ప్రాంతాన్ని అంతా ఎడారిగా మార్చాలని సస్యశ్యామలం చూడాలని బీజేపీ భావిస్తోందని కర్ణాటకలో తమ పార్టీ గెలవడం కోసం రాయలసీమలోని ప్రజలను బలిగా సమర్పించనుందని రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీదేవి, తస్లీం అన్నారు. ఇందిరానగర్‌లోని మహిళలను కలిసి ఒక రోజు దీక్షను జయప్రదం చేయాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పర్ భద్ర నిర్మాణాన్ని తక్షణం నిలిపివేయాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలకు రాయలసీమ ప్రజలు ఎవరికీ వవారుగా స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. పిటిఎం మండలం ముంతగోవులపల్లెకు చెందిన మంజునాథ్ భార్య పవిత్ర(36) కూలిపనులు చేస్తుండేది. ఈ నేపత్యంలో కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన ఈమె శుక్రవారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు బాధితురాలిని 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## శ్రీగాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా యజ్ఞం

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని 33 మంది విద్యార్థిని లకు శ్రీగాయత్రీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాయజ్ఞంలో భాగంగా పదో తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ డా.నిగినే వెంకటేశ్వర్లు పాఠశాల ఎస్ఓ సరస్వతి, ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ డా.నిగినే వెంకటేశ్వర్లు, ట్రస్ట్ కార్యదర్శి జి.మధు, ఉపకార్యదర్శి ఎస్.శివానందరెడ్డి, ట్రస్ట్ సభ్యులు స్వర్ణ, సుబ్బయ్య, నారాయణ పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న సిఐ సురేష్‌రెడ్డి

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పోరుమామిళ్ల పట్టణం లో రోడ్డు విస్తరణ పనులు మొదలు కావడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండ డంతో ట్రాఫిక్‌ను నియం త్రించేందుకు శుక్రవారం పోరుమామిళ్ల సిఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఫుట్ పెట్రో లింగ్‌తో నడుస్తూ ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా చేశారు.. తదనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయ్యేంతవరకు వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని ఆయన కోరారు, అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి స్పందన

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిఖరానికి భారీ స్పందన వచ్చింది. సుమారు 350 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఆపరేషన్ కావలసిన సదుపాయాలు కల్పించారు. నంద్యాల శాంతిరాం హాస్పిటల్ , డాక్టర్స్ వైద్య పరీక్షలు నిర్వహించి పేషెంట్లను సుమారు వందమందిని కంటి ఆపరేషన్ కోసం నంద్యాల, శాంతిరాం హాస్పిటల్ కి తీసుకుపోయి ఆపరేషన్లు చేసి కంటి అద్దాలు ఇచ్చి మళ్లీ వారి సొంత గ్రామానికి ఉచితంగా ప్రయాణ సౌకర్యం యనమల సుధాకర్ కల్పించారు.

## ఇద్దరు రైతులకు తీవ్ర గాయాలు

### ఒకరి పరిస్థితి విషమం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి రైతులు తీవ్రంగా గాయపడగా, అందులో ఒకరు పరిస్తితి విషమంగా మారింది. పెద్దమండ్యం మండల కలిచెర్ల పంచాయితీ కోట కాడ పల్లెకు చెందిన వెంకటరణ, జయరామ్ వ్యవసాయం చేస్తుండేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సొంతపనులపై ద్విచక్రవాహనంలో గుర్రంకొండకు బయలు దేరారు. దారిలో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో రైతులు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు వారిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ జయరామ్ పరిస్తితి విషమంగా మారడంతో తిరుపతికి రెఫర్ చేశారు.

## వరకట్న వేధింపు కేసు నమోదు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

వివాహిత ఫిర్యాదు మేరకు ఆమె అత్తింటివారిపై వరకట్న వేధింపులు కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ చెప్పారు. పట్టణంలోని చౌడేశ్వరీ నగర్‌కు చెందిన హేమలత అత్తింటి వేధింపులు భరించలేక గురువారం నిద్రమాతలు మింగి ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బాధితురాలి ఫిర్యాదు మేరకు హేమలత భర్త నవీన్, అత్తామాలు నాగేంద్రబాబు, సుగుణమ్మ, వీరి కుటుంబ సభ్యులు భార్గవి, జ్యోతి, రాజా, రవిలపై శుక్రవారం వరకట్న వేధింపులు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## వరి కాండం పురుగులపై అవగాహన

### పంట పొలాలు పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు నాగరాజ

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



మండల పరిధిలోని తిరువెంగళాపురం ఇ-క్రాప్ బుకింగ్ సూపర్‌వైజర్ పరిశీలించి 15 మంది రైతుల పొలాలను పరిశీలించారు. అనంతరం వరి కాండం తొలుచు పురుగు గురించి అవగాహన కల్పించారు. వరి కాండం తొలుచు పురుగు శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనతో పాటు రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా నాణ్యతను పరిశీలించడం జరిగింది. యూరియా పంపిణీ చేయడం నాణ్యత పరిశీలించడం, ఆర్బీకే సిబ్బంది తొలుత పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఎరువులను ఎట్టి పరిస్థితులలోను నాణ్యత లోపించకుండా చూసుకోవాలన్నారు. అనవసరంగా సస్య రక్షణ చర్యలు చేపట్టరాదని, మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడరాదని, రబీలో పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు, ఇ-కేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చని రైతు భరోసా కేంద్రం పరిధిలో వారానికి ఒకసారి నిర్వహించే డా॥ వైఎస్సార్ పొలంబడిలో తప్పనిసరిగా పాల్గొని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, మేలైన ఉత్తమ యాజమాన్య పద్ధతులు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకొని అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్యతో పాటు, పలువురు ఆర్‌బికే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త



మండలంలోని దమ్మనపల్లి గ్రామానికి చెందిన కమలాపురం బాబు (25) అతని తమ్ముడు గురువారం రాత్రి 10 గంటల సమయంలో పోరుమామిళ్ళ నుండి సొంత ఊరైన దమ్మన పల్లెకు మోటర్ సైకిల్‌లో వెళ్తుండగా స్టాండ్ చెక్‌పోస్ట్‌కు కొద్ది దూరంలో అటువైపు వస్తున్న లారీ వేగంగా వచ్చిఅన్నదమ్ములను ఢీకొట్టడంతో బాబు అనే వ్యక్తి తలపై పెద్ద గాయం, శరీరంపై పెద్ద గాయాలు కావడంతో ఆసు పత్రికి తీసుకుపోతున్న సమయంలోనే బాబు మృతి చెందాడు. అతని తమ్ముడికి కూడా గాయాలయ్యాయి. బాబు మృతదేహాన్ని పోరుమామిళ్ళ ప్రభుత్వాస్పత్రిలో శవపరీక్ష నిమిత్తం ఉంచారు. శుక్రవారం మృతుని తల్లిదండ్రులు పోరుమామిళ్ళ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

## పెద్దమ్మతల్లికి రూ.10వేలు విరాళం

మైదుకూరు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మైదుకూరు పట్టణంలోని శ్రీ పెద్దమ్మ తల్లిని మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ సందర్శించి శ్రీ పెద్దమ్మ తల్లికి పదివేల రూపాయలు విరాళం అందజేశారు. 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు రోజుల నుంచి అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పలురకాల అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లిని మైదుకూరు టౌన్ టిడిపి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆహ్వానం మేరకు మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం పొంది, పెద్దమ్మతల్లి ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గజమాలతో ఆయన్ను ఘనం గా సత్కరించారు. కార్యక్రమంలో మైదుకూరు టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారా యణ, ధనపాల జగన్, ధన బాల రవి, దాసరి బాబు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి పటిష్ట ఏర్పాట్లు

### దేవాలయ ఛైర్మెన్ శంకర్ రెడ్డి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

మండల పరిధిలోని వీరబల్లి పంచాయతీ కొత్త చెరువు మీదుగా మహా శివ రాత్రి లంకమల్లేశ్వర స్వామి శివరాత్రికి వెళ్ళే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నట్లు దేవాలయ ఛైర్మెన్ శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 16 నుండి 19 వరకు మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయం వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా అక్కడక్కడా రోడ్డు మరమ్మత్తులకు గాను మట్టిని కూడా వేయిం చడం జరుగుతుందని, లంకమల్లేశ్వర గ్రామానికి శ్రీ లంకమల్వేశ్వర స్వామి దేవ స్థానానికి వెళ్ళే భక్తులకు కొత్త చెరువు నుండి ఆలయం వద్దకు వెళ్ళేందుకు ఎటు వంటి ఆటంకాలు కలగకుండా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకాశవాణి కేంద్రం రాయలసీమ అస్తిత్వం

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



59 సంవత్సరాల చరిత్ర కలిగిన కడప ఆకాశవాణి కేంద్రాన్ని క్లస్టర్ పేరుతో విజయవాడలో కలపడం ఈ ప్రాంత అస్తిత్వాన్ని దెబ్బతీయడమేనని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుపోతు శ్రీనివాస వర్మ సామాజిక చైతన్య సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.వి.చంద్రశేఖర్ అన్నారు. సంగీత, సాహిత్యాలకు ప్రజా చైతన్య కార్యక్రమాలకు, విద్య, ఉద్యోగ సమాచారానికి 59 సంవత్సరాల నుండి విశేష సేవలందిస్తున్న ఆకాశవాణి కేంద్రానిది గొప్ప చరిత్ర అని వారు కొనియాడారు. ఉన్నపలంగా కేంద్ర ప్రభుత్వం కడప ఆకాశవాణి కేంద్రాన్ని నిర్వీర్యం చేసే పద్ధతిని అనుసరించడం సరికాదన్నారు. రాయలసీమలో ఉన్న సాహితీవేత్తలు, మేధావులు, కవులు, కళాకారుల విషయం పై స్పందించాల్సిన అవసరం ఉందని, ఆకాశవాణి కడప కేంద్రాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత రాయలసీమ ప్రజలపై ఉందని వారు తెలియజేశారు. నూతన వరవడిని ఆకాశవాణిని కొనసాగించాలని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచించాలని పేర్కొన్నారు. రాయలసీమలోని కవులు, కళా కారులు, మేధావులు, సాహితీవేత్తలు, ప్రజలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో రంతు, గౌస్ బాష, బుజ్జి పాల్గొన్నారు.

## నగరంలో పవిత్ర లూర్దుమాత ఊరేగింపు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



కడప నగరంలోని మరియా పురంలో వెలసిన లూర్దుమాత తిరునాళ్ల మహోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక సంధ్యా సర్కిల్ వద్ద ఉన్న డాన్ బోస్కో ఐటీఐ నుంచి మరియా పురం వరకు మేరీ మాత ఊరేగింపు ఆధ్యాత్మికంగా జరిగింది. ఇందులో కథోళిక విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అడుగడుగునా జపమాల, స్తుతి గీతాలు ఆలపించారు. లూర్దుమాత ఊరేగింపు కోటిరెడ్డి సర్కిల్, సాయిబాబా, ఏడురోడ్ల కూడలి మీదుగా వన్‌టౌన్, 2వ గాంధీ బొమ్మ, రామకృష్ణ హైస్కూలు మీదుగా మరియాపురం వరకు జరిగింది. లూర్దుమాత ఆవరణలో ఉన్న ఫాదర్ క్రంబ్లిష్ వేదికపై ఏర్పాటు చేసిన సంయుక్త దివ్య బలి పూజా ఆరాధన జరిగింది. ముందుగా డాన్‌బోస్కో ఐటీఐలోని పునీత అంథోని వారి చర్చిలో ఇన్‌ఛార్జి ఫాదర్ జ్ఞాన ప్రకాష్ సమిష్టి దివ్యబలి పూజ అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన ప్రసంగిస్తూ శనివారం జరుగు ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, యువతీ యువకులకు ఆటల పోటీలు, బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మరియాపురం విచారణ గురువులు బిరుసు రాజా, సహాయ గురువు కైపు చంద్ర, తిరునాళ్ల కమిటీ అధ్యక్షులు వారాది జోసెఫ్, కోశాధికారి విజయభాస్కర్, కార్యదర్శి లూర్దు, ఫాదర్లు, సిస్టర్లు, యువతీ యువకులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## బాలిక అత్యాచారం కేసులో ఇరువురు అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



బాలికకు మాయ మాటలు చెప్పి మోటారు సైకిల్‌పై ఎక్కించుకొని ఎర్రగుంట్ల బైపాస్ వద్దకు తీసుకెళ్లి అత్యాచార యత్నం చేయడానికి ప్రయత్నించిన ఇరువురిని అరెస్టు టుటౌన్ సీఐ ఇబ్రహీం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం బాలికపై అత్యాచార యత్నం చేస్తుండగా ఒక పిల్లవారు అక్కడికి రావడంతో బాలుడిని బెదిరించి తిరిగి బాలికను వారి ఇంటి వద్ద వదలి వెళ్లి పోయారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు మోడం పల్లెకు చెందిన కయ్యపు శ్రావణ్, మంగపట్నం రాములపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు వారిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

### -డిఎం అండ్ హెచ్ కొండయ్య

రామాపురం.ఫిబ్రవరి10 ప్రభాతవార్త



విద్యార్థినిలు క్రమశిక్షణతో ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నమయ్య జిల్లా డిఎంఅండ్ హెచ్ కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని చదువు పట్ల ఆసక్తి పెంచుకుని ఏకాగ్రతతో చదువుకోవాలని దాని వల్ల జ్ఞాపకశక్తి పెరిగి ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తోటి విద్యార్తిని వ్యక్తిగత పరిశుభ్రతపై చర్చించుకోవా లన్నారు. విద్యార్థులు వంట గదిలో తాజా కూరగాయాలు ఉన్నాయా లేదా అని పరిశీలించి, పిల్లలకు వడ్డించే భోజనము మెనూప్రకారం అందించాలని మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణుడు తెలిపారు. పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్తినిలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు స్థానిక వైద్యాధికారులను సంప్రదించాలని అన్నారు. సమావేశంలో వైద్యాధికారి విజయ్‌కుమార్ ఆ కళాశాల ప్రిన్సిపల్ పుష్పలత సిహెచ్ఎ ఎలేజర్ పాల్గొన్నారు.

## గిరిబాబు యాదవ్ మృతికి సంతాపం తెలిపిన శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం.ఫిబ్రవరి10 ప్రభాతవార్త



చిన్నమండెం మండలంలోని చినర్సుపల్లె గ్రామ వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు, సర ్పంచ్ పుల్లమ్మ కుమారుడు దేవరింటి గిరిబాబు యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం చిన్నర్సుపల్లెలోని గిరిబాబు యాదవ్ ఇంటికి శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని మృతిపట్ల సంతాపం తెలిపారు. అతని చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. గిరిబాబు యాదవ్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. దేవరింటి దామోదర్, డీలర్ నరసింహులు, దివాకర్, మటం ప్రసాద్, అంజి, శ్రీను, ధనాంజి, ఎంపిటిసిలు ఎజాస్ అలీఖాన్, రమేష్, వెంకటప్పనాయుడు, శ్యామ్, సర ్పంచ్‌లు నజీర్ అహమ్మద్, ఆఫ్రోజ్, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

చిన్నమండెం.ఫిబ్రవరి10 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అద్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు చర్చించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు నేరుగా అందాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలు, చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. అభివృద్ధి, నిర్మాణ పనులలో వేగం పెంచాలని ప్రభుత్వ పథకాలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజా ప్రతినిధులకు, నాయకులకు శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డి సూచించారు.

## 20లోపు ఇళ్లు, వాణిజ్య సముదాయాలు తొలగించుకోవాలి

వేంపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



వేంపల్లె పట్టణంలో రోడ్ల విస్తరణలో భాగంగా నష్టపరిహారం అందిన ఇళ్లు, వాణిజ్య సముదాయాల లబ్ధిదారులందరూ ఈనెల 20లోపు ఆర్‌అండ్‌బీ అధికారులు ఇచ్చిన మార్కింగ్ వరకు తొలగించు కోవాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి సూచించారు. వేంపల్లె ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులకు ఆదేశం చారు. వేంపల్లె పట్టణంలో రూ.92కోట్ల వ్యయంతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు ఎంతమేర జరిగాయని అడిగి తెలుసు కున్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్, మంచినీరు ఇబ్బందులు తలెత్తకుండా కాంట్రాక్టర్లకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనుల్లో లబ్ధిదారులు ఈనెల 20వ తేదీలోపు తమ ఇళ్లు, వాణిజ్య సముదాయాలు తొలగించకపోతే ఆర్‌అండ్ బీ అధికారులు వచ్చి తొలగి స్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లి కార్జునరెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ సిద్దారెడ్డి, ఏఈ వెంకట రమణ, డీఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కడప ఆర్జేడీ మీద ఆరోపణలు చేయడం తగదు

పులివెందుల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



కడప ఆర్జేడీని టార్గెట్ చేస్తూ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారకుడు అధికారి పార్టీ అభ్యర్థికి పరోక్షంగా చేస్తున్నాడని డీవైఎఫ్ఐ, ఎస్టీయూ కమ్యూనిస్టు అను బంధ సంఘాలు, సీపీఐ నాయకుడు రామకృష్ణ మాట్లాడటం సరికాదని వైఎస్ ఆర్టీఎఫ్ రా ష్ట్ర నాయకుడు సి.కె. వెంకట నాథరెడ్డి, ఎస్వి రమణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్ రెడ్డి, రమేష్, కోశాధికారి ప్రసాద్ ఎద్దేవా చేశారు. ఓటమిని ముందే ఊహించి ఏదో కుంటి సాగు వెతుక్కోవాలి కాబట్టి ఇలా ఆరోపణ చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. అధికారులు పరిపాలనా పరంగా వస్తుంటారు.. పోతుంటారు.. ఫలానా అధికారి అయితే మేము గెలుస్తాము, ఫలానా అధికారి అయితే ఓడిపోతాము అంటే మీరు అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా, భయపెడుతున్నారా లేదా మీ మాట వినేలా ఇలా ముందస్తు ప్రకటనలు చేస్తున్నారా అని ఆయన విమర్శించారు.

## క్యారీ బక్సులతో ఓటర్లను కొనలేరు

పులివెందుల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



వైఎస్‌ఆర్‌సీపీ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డికి కడప జిల్లాలో నిరసన సెగ తగిలింది. జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజక వర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గిఫ్టుగా క్యారీ బాక్సులను ఆయన పంపిణీ చేశారు. పులివెందుల, బద్వేలు నియోజకవర్గాలలో తమ అనుచరులతో క్యారీ బాక్స్‌లను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. పలుచోట్ల ఎస్టీయూ యూనియన్‌కు చెందిన ఉపా ధ్యాయులు రామంద్రారెడ్డి అనుచరులు అందించిన క్యారీ బాక్స్‌లను తీసుకోకుండా మాకు వద్దు అంటూ నిర్మొహమాటంగా చెప్పారు. మరికొంతమంది అయితే క్యారీ బాక్సులను చెత్తబుట్టలో పడేశారు. మరికొంతమంది ఆ బాక్సులను కాలి కింద వేసి తొక్కి నిరసన వ్యక్తం చేశారు. బద్వేలులో అయినత ఏకంగా ఆర్డీవోకు విషయం తెలిసి క్యారీ బాక్సులను తీసుకువస్తున్న వాహనాన్ని పట్టించారు. ఇలా జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు క్యారీ బాక్స్‌లు తీసుకువెళ్లిన రామచంద్రారెడ్డి అనుచరులకు వ్యతిరేక నిరసన సెగలు తగిలాయి. ఈ విషయమై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని, పోటీలో ఉన్న ఇతర అభ్యర్థులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## బలిజ సంఘం అభివృద్ధికి కృషి చేద్దాం

పులివెందుల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



కలిసికట్టుగా బలిజ సంఘం అభివృద్ధికి కృషిచేయాలని బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ అన్నారు. శుక్రవారం సంఘం అధ్యక్షులుగా గురు ప్రసాద్ బాధ్యతలు చేపట్టి ఏడాది కావడంతో కమిటి సభ్యులు పట్నంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ గురు ప్రసాద్ అధ్యక్షులుగా ఎన్నికైనప్పటి నుండి సంఘం అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. కమిటి సభ్యులు గూడూరు గురుప్రసాద్‌కు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేయించారు. అంతకు ముందు పూలమాలలు వేసి శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో అంకాలమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ వెంకట సుబ్బయ్య, బాలయ్య, ఛైర్మన్ ప్రసాద్, బలిజ సంఘం నాయకులు కడియాల లక్ష్మినారాయణ, సంఘ ఉపాధ్యక్షుడు హరి, నవీన్, హరి, సర్వేశ్వర, కృష్ణ, ఓం ప్రకాష్, క్రిష్ణకుమార్, వీరయ్య, ధర్మిశెట్టి బాబు, శేషకుమార్ పాల్గొన్నారు.

# మసీదు ఆస్తులను ఆక్రమించేందుకే తమపై ఆరోపణలు

## జామియా మసీదు కమిటీ అధ్యక్షులు బేపారి బషీర్ అహమ్మద్

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



జామియా మసీదుపై కొందరు వ్యక్తులు దానంగా ఇచ్చిన ఆస్తులను ఆక్రమించే కుట్రలో భాగంగానే కొందరు తమపై నిరాధారమైన ఆరోపణలు చేయడంపై జామియా మసీదు కమిటీ అధ్యక్షులు బేపారి బషీర్ అహ్మద్ మండిపడ్డారు. శుక్రవారం స్థానిక జామియా మసీదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం నుండి జామియా మసీదు నిర్వహణ బాధ్యతను తీసుకున్నామన్నారు. అప్పటినుండి మసీదు అభివృద్ధి పనులలో భాగంగా ప్రార్థనలు చేసుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు మసీదు కమిటీ సభ్యుల సహకారంతో రెండు వేల మంది భక్తులు ఒకేసారి ప్రార్థనలు జరుపుకునే విధంగా పునర్నిర్మాణం చేశామన్నారు అలాగే 88 రూములతో వ్యాపారం పండ్ల దుకాణాల సముదాయము, రెండు పాఠశాలల భవనములు ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి మసీదు యొక్క ఆస్తులను అభివృద్ధి చేసి ఆదాయం పెంచామన్నారు. ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరంపేట గ్రామ పొలం లోని 7 ఎకరాల 50 సెంట్లు భూమి జామియా మసీదుకు సంబంధించి ఉందన్నారు. అప్పట్లో మయాన నవాబుల పరిపాలనలో ఇనాం భూములుగా ఉన్నాయని కడప జిల్లా డిప్యూటీ కలెక్టర్ ధ్రువీకరించినట్లు తెలిపారు. అందులో సర్వేనెంబర్ 514 కు సంబంధించి రెవెన్యూ రికార్డులలో తురక ఇమాం సాహెబ్ అని నమోదు చేసి ఉన్న దన్న సాకుతో ఇమాం సాహెబ్ కుమారులైన పెద్ద ఫక్రు సాహెబ్ యూసుఫ్ సాహెబ్ మరియు చిన్న ఫక్రు సాహెబ్ జిల్లా మున్సబ్ కోర్టులో జామియా మసీదుకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఈ భూమితో పాటు ఇతరుల భూములు పై ఎవరికి హక్కు లేదని కేవలం మసీదు ఆస్తులని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇలా ఉన్నత న్యాయస్థానంలో కూడా మసీదుకు వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్లను కొట్టి వేసిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్వర్గీయ తురక ఇమాం సాహెబ్ కుటుంబ సభ్యులు అయిన పెద్ద ఫక్రుసాహెబ్ యూసుఫ్ సాహెబ్ చిన్న ఫక్రు సాహెబ్ వీరి కుటుంబ సభ్యులు స్వర్గీయ ఉప్పులూరు ఖాదర్ మోదిన్ కుమారులు కుటుంబ సభ్యులు మసీదు నిర్వాహకులను మార్చాలన్న నెపంతో విలువైన ఆస్తులను ఆక్రమించే ప్రయత్నంలో భాగంగా తమపై నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆరోపణలు తమపై చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బేపారి జాకిర్ అహ్మద్, దస్తగిరి బాష, గౌస్ బష, ఇమాం, అబ్దుల్ మాలిక్ సాహెబ్ , సనావుల్లా, ముల్లా నసీరుద్దీన్, ఫైరోజ్ బాష కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పుల మాటేమిటి? : కాంగ్రెస్

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



దేశంలోని రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని ప్రధానమంత్రి మోడీ పార్లమెంటులో రాష్ట్రాలకు హెచ్చరికలు హితబోధ చేస్తున్న నేపథ్యంలో మరి కేంద్ర ప్రభుత్వం చర్చిన అప్పుల మాటేమిటో స్పష్టం చేయాలని ప్రొద్దుటూరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పూల నజీర్ అహ్మద్ సూటిగా ప్రశ్నించారు 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాలలో ప్రధాన మంత్రులైన పండిట్ నెహ్రూ నుండి మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు పాలనలో కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు 46 లక్షల కోట్లు గాక 2014 నుండి 252 8 సంవత్సరాలు కాలంలో మోడీ ప్రధానిగా కేంద్ర ప్రభుత్వం చేసిన అదనపు అప్పు 19 లక్షల కోట్ల రూపాయలు గా ఉందన్నారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో 15.40 లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అప్పు చేస్తుందని బడ్జెట్లో పేర్కొన్నారు అన్నారు మొత్తం బడ్జెట్లో ఇది 34 శాతంగా ఉందన్నారు మితిమీరిన అప్పులు చేసింది చాలక మోడీ ప్రభుత్వం దేశాన్ని అమ్మకానికి పెట్టిందని నౌకాశ్రయాలు విమానాశ్రయాలు రైల్వే సంస్థలు తెగ అమ్మకానికి పెట్టిందని విమర్శించారు ఇది చాలదన్నట్లు ప్రజల మీద ధరల వీరబాదులు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ఎరువుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవన్నారు ఎదుటివారికి నీతులు చెప్పేముందు తాము ఆచరించి చూపాలని ఆయన హితవు పలికారు.

# ప్రజల సొమ్ము దారి మళ్లించిన ప్రధాని మోడీ : సిపిఐ

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



దేశంలోని ప్రజల సొమ్మును డొల్ల కంపెనీలకు దారి మళ్లించిన ప్రధాని మోడీ చర్యలను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట సిపిఐ ఏరియా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు డొల్ల కంపెనీల పేరుతో అదానికి మోడీ వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి వాటిని బ్యాంకులకు తిరిగి చెల్లించకుండా బ్యాంకులచే రుణ మాఫీ చేయించిన మోడీ దేశభక్తుడు కాదని ఘరానా దొంగల కాపలాదారులనిచ్చారు దేశాన్ని పాలించే నైతిక హక్కు కోల్పోయింది అన్నారు. తక్షణం బ్యాంకు రుణాల ఎగవేతదారుల ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు 2023 24 బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు నిధులు లేని స్పష్టంగా కనపడుతోందని రాష్ట్రం నుంచి వైసీపీ ఎంపీలు ఎందుకు కేంద్రంలో బిజెపికి మద్దతు ఇస్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు బిజెపి వైసిపి కూడబలుకొని ఏపీకి అన్యాయం చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు శివారెడ్డి ఏసోబు ప్రమీల ప్రతాప్ భూపాలం వీరయ్య శెట్టి ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు పట్టణ కార్యదర్శి శివకుమార్ అరుణ్ తేజరులు పాల్గొన్నారు.

# మొబైల్ మిస్సింగ్ ఫిర్యాదులు స్వీకరణ

కడప క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు శాఖ వినూత్నంగా ఆలోచించి చాట్ బాక్స్ల ద్వారా బాధితుల మొబైల్ మిస్సింగ్ ఫిర్యాదులు స్వీకరిస్తుందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఈ చాట్బాక్స్ సేవలు ప్రారంభించిన అనతి కాలంలోనే రూ.70 లక్షలు విలువ చేసే 261 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. 2నెలల వ్యవధిలో బాధితులకు సెల్ఫోన్లు అప్పగించామని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత సులువైన సేవలు అందించడానికి 9392941541 వాట్సాప్ సేవలు ప్రారంభించామని ఇప్పటి వరకు 261 మిస్సింగ్ ఫోన్లు ఫిర్యాదు రాగా అందులో ఎంఎంటీ ద్వారా 510 యాక్టీవ్ మొబైళ్లను గుర్తించగా అందులో 261 ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు 130 మొబైల్లు ఇవ్వడం జరిగిందని బాధితులకు శుక్రవారం ఇచ్చామని మిగిలిన వాటిని కూడా రికవరీ చేసి బాధితులకు ఇస్తామన్నారు. రికవరీలో శ్రమించిన సైబర్ క్రైం టెక్నికల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, ఎస్సై మధుమల్లేశ్వర్రెడ్డి వారి సిబ్బందిని అభినందించినట్లు ఎస్పీ వివరించారు. విలేకరుల సమావేశంలో ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, సీఐ శ్రీధర్నాయుడు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# మనిషి విశిష్టత మానవత- నైతికతలతో సాధ్యం

## జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు షరీఫ్

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మనిషి విశిష్టత మానవతా-నైతికతలతోనే సాధ్యమని జమా అతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు డి.యం.షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం జమా అతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ కార్యాలయంలో శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి విశిష్టత మానవతా- నైతికతలతోనే సాధ్యం అవుతుందని ప్రముఖ సామాజిక ఆధ్యాత్మిక సంస్థ అయిన జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర వ్యాప్తంగా 'మానవత నైతికత' అనే నినాదంతో జాగరణ ఉద్యమాన్ని ఈ నెల 11 నుండి 20 వరకు చేపట్టిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు మనిషి వైజ్ఞానిక అభివృద్ధిలో దూసుకుపోతున్నాడే కానీ మానవతా విలువలు నానటికి దిగజారుతున్నాయని, సమాజంలో పెరిగిపోతున్న నేరాలు, మారణహోమాలే దీనికి ఉదాహరణ అని తెలిపారు. ఈ నేపధ్యంలో మనిషిలో నైతిక పరివర్తన కలిగినపుడే మానవతా విలువలు వికసిస్తాయని, దైవభీతి, జవాబుదారీతనం వల్లనే మనుషిలో నైతికత జనిస్తుందని అన్నారు. సమాజంలో ఈ భావనను పెంపొందించే ఉన్నత లక్ష్యంతోనే జమాఅతె ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మానవత - నైతికత జాగరణ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మానవత్వం, సత్యం ఆధారంగానే మానవాళిని దైవం సృష్టించాడని, దేవుని దృష్టిలో మానవ ప్రాణం అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమా అతే ఇస్లామీ హింద్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శ కాలనీ 22 వ వార్డు లో ఉన్న 24 వ సచివాలయం లో ఆ వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి హిదాయతుల్లా చేతులమీదుగా శుక్రవారం సచివాలయ సిబ్బంది ప్రజాఆరోగ్య శాఖ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిదాయతుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన ఈ క్యాలెండర్ లో ప్రజా ఆరోగ్య విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పేర్కొనడం జరిగిందని తెలిపారు. జగన్ ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరు ప్రజలకు సంతృప్తి కరంగా వుందన్నారు. జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ ద్వారా అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన జీవన విధానమే మిషన్ లక్ష్యం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



పట్టణ ప్రాంతాలలో పేదరికం, దుర్బలత్వాన్ని నిర్మూలించడానికి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి పేదరిక నిర్మూలన మిషన్ (మెప్మా) ఎంతగానో దోహదపడుతుందని సిటీ మేనేజర్ పి.హరిప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ రామ్మోహన్రెడ్డి దిశా నిర్దేశంతో కడప నగరపాలక సంస్థ పరిధిలోని పేదలకు ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. శుక్ర వారం కడప నగరంలోని ఆ సంస్థ కార్యాలయంలో హరిప్రసాద్రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం, వైకల్యం, దుర్బలత్వం వంటి అన్ని జీవన సమస్యల నుంచి పరిష్కారం మిషన్ ద్వారా లభిస్తుందని అభిప్రాయపడ్డారు. డ్వాక్రా పొదుపు సంఘాల గ్రూప్ మహిళలకు లోన్లు అందిస్తున్నట్లు చెప్పారు. వైఎస్ఆర్ ఆసరా కింద సున్నా వడ్డీ రుణాలు మంజూరవుతున్నట్లు చెప్పారు. వీధి విక్రయదారులకు రుణాలు అందుతున్నాయన్నారు. వైఎస్ఆర్ చేయూత పథకం కింద అర్హులైన వ్యాపారులకు రుణాలు అందిస్తున్నామన్నారు. ఏపీ టిడ్కో ఇళ్లకు సంబంధించి లోన్లు కూడా మంజూరు చేస్తున్నామని చెప్పారు. జగన్ అన్న హౌసింగ్ సంబంధించి రూ.35 నుంచి రూ.60వేల వరకు లోన్లు మంజూరవుతున్నా యన్నారు. డ్వాక్రా పొదుపు మహిళ సంఘాలకు రూ.లక్ష నుంచి రూ.20లక్షల వరకు రుణాలు ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. నూతనంగా ఏర్పడన డ్వాక్రా మహిళా పొదుపు సంఘాల గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ రూ.19వేలు అందిస్తున్నట్లు చెప్పారు.

# మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా నుంచే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం అధికారులతో సమావేశమే మాట్లాడుతూ పొలతలలో శివుని దర్శనార్థం వచ్చే భక్తులు ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తాగునీరు, పార్కింగ్, క్యూలైన్ల ఏర్పాటును పర్యవేక్షించాలన్నారు. కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రణాళికా బద్ధంగా చూడాలని భక్తులకు ఆటంకం కలగడకుండా చూడాలన్నారు. కోనేరు వద్ద కూడా బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రమాదకర మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసి వాహనదారులకు సూచనలు చేయాలని, వాహనాలను వన్వే ద్వారా కమ్మవారిపల్లె మీదుగా పొలతల నుంచి దిగే వారికి మరో మార్గం చూపి ఆర్టీసీ అధికారులకు కూడా సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ఉదయ్భాస్కర్రాజు, ఈవో మహేశ్వర్రెడ్డి, ఛైర్మన్ రాజ గోపాల్ రెడ్డి, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, విద్యుత్తు అధికారులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఎక్సైజ్ వాహనాలకు వేలంపాటలు

రామసముద్రం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక పోలీస్సేటషన్కు సంబంధించి ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేయబడిన నాలుగు చక్రాల వాహనం, ఒక ఆటో, 21ద్విచక్రవాహనాలకు వేలం వేయనున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఎస్పి ఆదేశాల మేరకు శనివారం 11వతేదిన స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు అడ్రస్ప్రూఫ్తో పాటు వేలంలో పాల్గొనవచ్చునని తెలిపారు. పాడుకొన్న వ్యక్తి తప్పకుండా జిఎస్టి కూడా చెల్లించాలని ఆయన తెలిపారు.

# సాంకేతిక పరిజ్ఞానం పెంపొందితేనే భవిష్యత్తు

## ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నపుణ్యతతో కూడిన సాంకేతిక పరిజ్ఞానం పెంపొందినపుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఈసిఈ డిపార్ట్మెంటు ఆధ్వర్యంలో ఎన్ఎస్టియు సుములేషన్ టూల్ వారు వర్క్షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు కమ్యూనికేషన్ నెట్వర్క్పైన అవగాహన పొందాలన్నారు. రీసోర్స్ పర్సన్స్ జివి.ధ్వారకనాథ్, అసిస్టెంట్ప్రొఫెసర్ డాక్టర్ భానుప్రకాష్లు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్రెడ్డి, కళాశాల అధ్యక్షులు నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్బాబు, ఈసిఈ హెచ్ఓడి కెవి.వరప్రసాద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ దేవరాయుల విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



పట్టణంలోని పుంగనూరు బైపాస్ వైజంక్షన్ వద్ద చక్రవర్తి శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ప్రతిష్టకు శుక్రవారం భూమిపూజ చేశారు. టిడిపి పాలకమండలి సభ్యులు పోకల అశోక్కుమార్, జేపిసి కన్వీనర్ వైఎస్.మునిరత్నం ప్రధానంగా భూమి పూజలో పాల్గొని మాట్లాడారు. బసినికొండ సమీపాన శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ఏర్పాటు భూమిపూజ చేయడం సంతోషకరమన్నారు. భూమిపూజకు ఎంపి, ఎమ్మెల్యేలు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయారన్నారు. విగ్రహ ప్రతిష్టకు వీరు హాజరవుతారన్నారు. విగ్రహ ఏర్పాటుకు గానూ శ్రమించిన బలిజ సంఘం నాయకులను అభినందించారు. తొలుత పట్టణంలో బలిజసంఘం నాయకులు పెద్దఎత్తున బైక్ర్యాలీ నిర్వహించారు. భూమిపూజ కార్యక్రమంలో ఆకుల గజేంద్ర, సాయిలోకేష్, రేగడ ప్రసాద్కుమార్, కత్తిరాజు, కత్తిలక్ష్మణ, గుండాల రామచంద్ర, ఆకుల క్రిష్ణమూర్తి, బోర్వెల్ నాగరాజు, అండే శివప్రసాద్, ఆంజినేయకుమార్, జంగాల శివరామ్ పాల్గొన్నారు.

# మెగా జాబ్మేళా విజయవంతం

## 3047మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు

మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి అండగా నిలిచేందుకు ఎంపి మిథున్రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్మేళా నిర్వహించినట్లు ఎమ్మెల్యే నవాజ్బాషా తెలిపారు. స్థానిక బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్మేళా విజయవంతమైంది. ఉదయం 8గంటల నుంచి జాబ్మేళాకు తరలి రావడంతో కళాశాల ప్రాంగణమంతా నిండిపోయింది. న్యూఢిల్లీకి చెందిన క్యాస్కార్ప్లిమిటెడ్, సన్నితి ఇనిషియేటీవ్ సహకారంతో నిర్వహించిన ఈ జాబ్మేళాలో మదనపల్లె నుంచి కాకుండా పీలేరు, తంబళ్ళపల్లె, పుంగనూరు, కదిరి నియోజకవర్గాల నుంచి అధికసంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. మొత్తం విద్యార్థులు 9,257మంది హాజరుకాగా అందులో 3,047మంది వివిధ కంపెనీల్లో నెలకు రూ.20వేల నుంచి రూ.40వేల వేతనాలతో ఆఫర్ లెటర్స్ పొందారు. ఎమ్మెల్యే నవాజ్బాషా మాట్లాడుతూ చదువుకొని ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం ఎంపి మిథున్రెడ్డి జామ్మేళా ఏర్పాటు చేశారన్నారు. ఊహించిన దానికంటే అధికసంఖ్యలో ఈమేళాకు హాజరయ్యారన్నారు. జాబ్మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను పొందడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు సచివాలయ వాలంటీర్ల వ్యవస్థతో వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. కార్యక్రమంలో క్యాస్కార్ప్ లిమిటెడ్ చీఫ్ ఆపరేషన్ అధికారి జాకబ్మాథ్యూస్, జీఎం వెంకటేష్మూర్తి, సీనియర్ మేనేజర్ వినోద్కుమార్, హరిహరప్రసాద్, శంతన్, ఛైర్పర్సన్ మనూజారెడ్డి, వైస్ఛైర్మెన్లు జింకా చలపతి, నూర్అజాం, వార్డు కౌన్సిలర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ దండు కరుణాకర్రెడ్డి, శరత్ రెడ్డి, మైఎస్ఆర్ సిపి నాయకులు ఇర్ఫాన్ఖాన్, గుండ్లూరు రఫి, ఎల్ఐసి సుధాకర్ పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణులకు దక్కిన గౌరవం

## ఏపి నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మెన్ యనాదయ్య

మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల పాలకమండలిలో జీవితాంతం ధర్మకర్తల మండలి సభ్యులుగా అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందని నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మెన్ సిద్దవటం యనాదయ్య పేర్కొన్నారు. సేవకులుగా ఉన్న వారు పాలకులుగా మారే అరుదైన గౌరవం నాయిబ్రాహ్మణులకు దక్కినందకు జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్రమణ్యం ఆధ్వర్యం లో స్థానిక ఆర్టీసి బస్టాండు వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి గతంలో నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన మాట ప్రారం కుల దూషణ జీఓ నెంబర్ 50, జగనన్న చేదోడు, ప్రతి షాపుకు 150యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, నవరత్నాల వంటి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. చట్టసభల్లో అడుగుపెట్టే విధంగా దేవాలయాలలో పనిచేస్తున్న క్షరకులకు గౌరవవేతనం వంటివి ముఖ్యమంత్రి నెరవేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యంతో పాటు రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆవుల విశ్వనాథ్, రాష్ట్ర కార్యదర్శి బూరుగల సుబ్రమణ్యం, మదనపల్లె కార్యదర్శి ఎం.శంకర్, జ్యోతిరావుపూలే నాయిబ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు వెంకటేష్, బాలసుబ్రమణ్యం, నరసింహులు, అమరనారాయణ, బి.సుధాకర్, వినోద్కుమార్, మహేస్, బాలాజి, ఎం.సుధాకర్, శంకర్, పాండు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

## సాదక్ స్పెషాలిటీ హాస్పిటల్ డా॥ ఎస్.హుస్సేన్

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని సాదక్ స్పెషాలిటీ హాస్పిటల్ డా॥ ఎస్.హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా సాదక్ హాస్పిటల్ డా॥ హుస్సేన్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం జ్వరం, జలుబు, దగ్గుతో పాటు పలు రకాల వ్యాధులు ప్రబలుతున్నాయని, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా లాంటి విష జ్వరాల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించడం వలన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని, వాటి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరికైనా జ్వరం, దగ్గు, జలుబు లాంటి లక్షణాలు కన్పిస్తే ప్రాథమిక దశలోనే సంబంధించిన వైద్యులను సంప్రదించి తగిన సలహాలు, సూచనలు తీసుకోవడం వలన అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చన్నారు. అలాగే ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు చేసుకోవాలని, ఆకు కూరలు, పాలు, గుడ్లు లాంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం నడక, యోగ, వ్యాయామం లాంటివి పాటించడం ద్వారా అనారోగ్యానికి గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, ఏ ఆరోగ్య సమస్యలు ఏర్పడినా ప్రజలు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

# సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను నిర్మించాలి

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్వైఎఫ్) 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కడప నగరంలోని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో జిల్లా మహాసభ లోగోను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కె.శంకర్ మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యక్షంగా 12 వేల ఉద్యోగాలు, పరోక్షంగా లక్షకు పైగా ఉద్యోగాల ద్వారా ఉపాధి కల్పించాలని వారు కోరారు. జిల్లా వాసి, రాష్ట్ర సీఎం జగన్ మోహన్రెడ్డి పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ఎన్నికల ప్రచారంలో మేము అదికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి సెయిల్ ఆధ్వర్యంలో ఒక్క సంవత్సరంలో పూర్తి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో 2 రోజుల పాటు జిల్లా మహా సభలను కడప నగరంలో నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు, యువ కులు, నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. ఈ మహా సభలలో గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణను రూపొం దించడం జరుగుతుందన్నారు. ఎన్నికల హామీలు, ఉక్కు పరిశ్రమ నిర్మాణం, నూతన జాబ్ క్యాలెండర్, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలి. ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి. జీవో నెంబరు 77 రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు శివ, సోయల్, నగర సహాయ కార్యదర్శి నాయక్, నగర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కార్తీక్, నాయకులు మధు, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.

# శివాలయంలో ధ్వజ స్థంభం ఏర్పాటు

మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



పట్టణంలోని శివనగర్(మడికయ్యల శివాలయం)లో శుక్రవారం వైభవంగా భాహ్యానంది మండపం, ధ్వజ స్థంభాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రధాన అర్చకులు, వేదపండితులు, దాతలు, ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. భాహ్యానంది మండపాన్ని స్వర్గీయ మార్పూరి భాస్కర్ నాయుడు జ్ఞాపకార్థకంగా మార్పూరి సుధాకర్నాయుడు, మార్పూరి చలపతి నాయుడు, డాక్టర్ శ్రీదేవి, శ్రీలత వారి కుటుంబీకుల సమ క్షంలో మండపాన్ని ప్రారంభించారు. ధ్వజస్థంభం ఏర్పాటు నారా యణప్ప జ్ఞాపకార్థంగా వారి కుటుంబీకుల ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన అర్చకులు విశ్వేశ్వరప్రసాద్, మురళీశర్మ, ఈఓ రమణల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజల్లో పాల్గొన్న వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వాల్మీకులను ఎస్టిలుగా గుర్తించాలి

## రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసులు



మదనపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

వాల్మీకులను ఎస్టిలుగా గుర్తించాలని వాల్మీకిసంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని నక్కల దిన్నెలో ఏర్పాటు చేసిన వాల్మీకి కులపెద్దల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశమంతా వాల్మీకులందరూ ఎస్సి, ఎస్టిలుగా ఉన్నారని ఆంధ్ర రాష్ట్రంలోనే వాల్మీకులు బిసి-ఎగా ఉండడం అన్యాయమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఒకేజాతి రెండు రిజర్వేషన్లగా చేయడం ఎక్కడా లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వాల్మీకులను ఎస్టిలుగా గుర్తించి వారికి అందాల్సిన రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. విద్య, వైద్యం ఆర్తికంగా ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం చేసి వాల్మీకులు పొందాల్సిన ఎస్టి రిజర్వేషన్ ఫలాలను అగ్రకులాలు వారు అనుభవిస్తుండడం భాదాకరమన్నారు. వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణకై నియమించినటువంటి రిటైర్డు ఐఏఎస్ అధికారి శ్యాముల్స్ అనీల్కుమార్ ఏక సభ్య కమిటీలపై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జయసింహా, భాస్కర్, శంకరా, రవి. తిమ్మయ్య అధికసంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జనవరి 10 నుండి ఫిబ్రవరి 13 వరకు జరిగే కార్యక్రమంలో బాగంగా శుక్రవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లైట్ పాలెం నందు స్పర్శ, కుష్ఠువ్యాధి అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశం మిడ్టౌన్ రోటరీ క్లబ్, వైద్య ఆరోగ్య శాఖ వారి అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాదర్ వల్లి ముఖ్య అతిథిగా పాల్గొని కుష్ఠు వ్యాధిగ్రస్తులను ప్రేమతో ఆదరించాలన్నారు. అలాగే కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రోటరీ క్లబ్ వారి సహకారంతో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా పారామెడికల్ ఆఫీసర్ నాగన్న, ఫిజియోథెరపిస్టు విక్టర్ మనోహర్, డిపిఎంఓ శివశంకరయ్య, యు పి హెచ్ సి ట్రైపవతం వైద్యాధికారి డాక్టర్ షాహీనా సుల్తానా గారు, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రొటేరియన్ తిరుపతయ్య, వైస్ ప్రెసిడెంట్ జగదీష్, ట్రెజరర్ సాధు నారాయణ, రిటైర్డ్ తహసీల్దార్ తుకారం, శ్రీనివాసులు, సిఓ, టిజివి శ్రీదేవి, ఎం.వి. సుబ్బరెడ్డి, యు పి హెచ్ సి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాలి

### - మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి



గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి.

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి గడప వద్దకు చేరేలా బూత్ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు బాధ్యతగా తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె, కుమ్మరికొట్టాలు, తొట్టిగారిపల్లె సచివాలయంలో గృహ సారథులకు, సచివాలయ కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కిట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ వ్యవస్థను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించడం జరిగిందని, ప్రతి గడపకూ వాలంటీరు వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఒక వాలంటీరు 50 కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో ఎక్కడ ఎటువంటి సమస్య రాకూడదని వాలంటీరుకు తోడుగా ఇద్దరు గృహ సారథులను, బూత్ కన్వీనర్‌ను కూడా ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి గడప వద్దకు చేరేలా ఈ గృహ సారథులను తీసుకురావడం జరిగిందని, కావున ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటి ముంగిటకే చేరేలా కృషి చేస్తూ గత ప్రభుత్వంలో అభివృద్ధిని, ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధిని ప్రజలకు వివరించాలని వారు తెలియజేశారు. అనంతరం పలువురు గృహ సారథులు, కన్వీనర్లకు వారు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంగా చెన్నకృష్ణా రెడ్డి, ఆదిచెన్నకేశవ స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డి, చెన్నయ్య, మురళి, రామచంద్రారెడ్డి, ఓబులేసు, శ్రీనుతో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



వాల్మీకిపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

పేద వర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం మండల చింతపర్తి పంచాయతీ పరిధిలోని ఎర్రగుండ్లబావి, మేకలవారిపల్లె, గోవిందరాజపురం, రాములవారిపల్లె గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమం, వైద్యానికి, విద్యాభివద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యతతో పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అలాగే రైతుల బతుకుల్లో వెలుగులు నింపడానికి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి పంటల సాగుకు అవసరమైన సూచనలు సలహాలను అందించడంతో పాటు, వ్యవసాయ పరికరాలు విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రజలు ఆయన దష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడికక్కడే సంబంధిత శాఖల సిబ్బందికి అధికారులకు సూచించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ళ భాస్కర్, రాష్ట్ర కురబ, వాల్మీకి కార్పోరేషన్ల డైరెక్టర్లు కె.నరసింహులు,వైస్ఎంపీపీ కిరణ్‌కుమార్, మైనారిటీ నాయకులు అబ్దుల్‌కలీమ్, నాయకులు రమేష్‌బాబు, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటరమణ, చిన్నప్ప,సైఫుల్లా, ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఏఈలు కమలాకర్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్, సచివాలయ కార్యదర్శులు, ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా పీలేరు మండల కార్యవర్గ సమావేశం



పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

భాజాపా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాజంపేట పార్లమెంటు పీలేరు నియోజకవర్గంలో పీలేరు మండల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అసెంబ్లీ ఇన్‌చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్‌రెడ్డి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు రూ.లక్షల కోట్లు వివిధ సంక్షేమ పథకాలు కిసాన్ సమ్మాన్ నిధిని మొదలు పెట్టి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఆయుష్మాన్ భారత్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను రాజకీయాలకు ప్రాంతాలకు అతీతంగా భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై లక్షల కోట్లు రూపాయలను వివిధ సంక్షేమ పథకాలు కిసాన్ సమ్మాన్ నిధిని మొదలు పెట్టి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఆయుష్మాన్ భారత్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా భారత ప్రధాని నాయకత్వలో పేదల అభ్యున్నతికి పాటుపడటం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వ ప్రస్తుత ప్రభుత్వాలు రెండు దొందుగా వ్యవహరిస్తు రెండు కుటుంబ పార్టీలు వారి యొక్క నాయకులు వారి కుటుంబ సభ్యులు యొక్క ఎదుగుదల వ్యక్తిగత లాభాలనే విధంగా వ్యక్తిగత లాభాలనే ధ్యేయంగా వ్యవహరిస్తు ప్రజా సంక్షేమాన్ని విస్తరించడం జరుగుతుందని భాజాపా ఇకపై ఆంధ్రప్రదేశ్‌లో కూడా అవినీతి అరాచక కుటుంబ పార్టీల కీచక పర్వాలను సహించబోదని రానున్న కాలంలో ప్రజల పక్షాన ప్రజల కోసం ప్రజలతో కలిసి పోరాటం చేయడం కోసం ముందుంటుందని హెచ్చరించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరమణ, నిమ్మనపల్లె పురుషోత్తం, నాగేంద్రనాయుడు, రామాంజులు , తాతయ్య, సుధారాణి, నారాయణస్వామి, పీఎం ఖాన్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కలకడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః

జాతీయ లోక అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలకడ సీఐ రాజే ంద్ర అన్నారు. కలకడ పట్టణం పురవీధులలో సీఐ రాజేంద్రల ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ రాజేంద్ర మాట్లాడుతూ ప్రజలు గ్రామాలో తమ వ్యవసాయ భూముల వద్ద గొడవలు పెట్టుకోవడం పాత కక్షలతో కేసులు పెట్టుకోవడం లాంటివి జరుగుతూ ఉన్నాయని అన్నారు. ప్రజలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగి కాలయాపన చేయడం సరికాదని ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి జాతీయ న్యాయసేవా అధికార సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న న్యాయ సేవా అధికార న్యాయస్థానాల ఆదేశాల మేరకు ప్రజలు తమ కేసులను రాజీ చేసుకోవడానికి వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టు నందు 11వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని ఈగొప్ప అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కూటికోసం కోటివిద్యలు

### ప్రమాదమని తెలిసినా తప్పని ఫీట్లు



చిట్వేలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

'కూటి కోసం కోటి విద్య' లను సామెత ఊరకనే రాలేదు కాబోలు. సాంకేతికంగా మనం ఎంతో నైపుణ్యం సాధించినప్పటికి కొన్ని జాతుల వారు మాత్రం 'కులవృత్తికి ఏదీ సాటిరాదు గువ్వల చిన్న' అన్నట్లు తమ కులవృత్తిలో పల్లె పల్లెనా ప్రదర్శనలు ఇస్తూ తమ జీవనాన్ని నెట్టుకొస్తున్నారు. వివరాలు పరిశీలిస్తే శుక్రవారం సాయంత్రం చిట్వేలి బ్రాహ్మణవీధిలో సర్కస్‌వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి సాహసోపేతమైన ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో భాగంగా తమ పిల్లలచే సైకిల్‌ను వివిధ రకాలుగా తొక్కడం, తాడుపై నడవడం, అగ్నిచక్రాలను చేతితో తిప్పడం లాంటి ప్రదర్శనలు వీధి ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీధి ప్రజలు ఇచ్చిన పదో పాతికతో సర్కస్‌వారు తమ సంతోషాన్ని వ్యక్తరిచారు. మా పెద్దలు మాకు నేర్పిన విద్యను మా పిల్లలకు నేర్పిస్తున్నామని, దీని ద్వారానే ఇంటిల్లిపాది జీవనం సాగిస్తున్నామని, ప్రదర్శనను వీక్షించి సహకరిస్తున్న ప్రజలకు సర్కస్‌వారు ధన్యవాదాలు తెలిపారు.

## అనంతరాజుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి సలహాదారు

### నిర్మాణానికి సహకరించిన ధనుంజయరెడ్డి సేవలు మరువరానివి



అనంతరాజుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి సలహాదారు ధనుంజయ్యరెడ్డి,

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట గ్రామ పంచాయతి పరిధిలోని తంబెళ్లవారిపల్లెలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు ధనుంజయరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి అనారోగ్య పీడితులకు చక్కటి వైద్యాన్ని అందించాలని, ప్రతిరోజుకు అవసరమైన వాటిని తీర్చి మందులను రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్యసేవలు అందించాలన్నారు. ఈ ఆసుపత్రికి సహకరించిన రక్కాసి ధనుంజయ్యరెడ్డికి అడిగిన వెంటనే అన్నివసతులు ఏర్పాటు చేసిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుకు మరింత రుణపడి ఉంటామని అన్నారు. మండలంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన మరుక్షణమే ముఖ్యమంత్రి సలహాదారు ధనుంజయరెడ్డి శ్రమించి వేగవంతంగా ఆసుపత్రి ఏర్పాటు చేసి పేద రోగుల పట్ల ఆయన చూపిస్తున్న ఆదరణ నిరంతరం మదిలో ఉంచుకొని పేదల కోసం పాటు పడుతున్న ఆయన సేవలు మరువరానివని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో అనంతరాజుపేట పంచాయతిని మరింత అభివృద్ధి లోకి పైవారి సహకారంతో ముందుకు వెళతామని సుకుమార్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా అభివృద్ధికి సహకరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌వెహన్‌రెడ్డి, ఆరోగ్య మంత్రి విడదల రజనిలలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, జడ్‌పిటిపి పాలెంకోట రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులపై కక్ష్యసాధింపు చర్య

### ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు



నందలూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, దేశ సగటు వృద్ధి 24.8 శాతం కన్నా 26.2 శాతంతో గాడిలో పడితే రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జీతాలు ఇంతవరకు చెల్లించకపోవడం, ఉద్యోగులపై కక్ష్యసాధింపు చర్యలు కావా? అని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం నందలూరు మండలానికి విచ్చేసిన ఆయన మధ్యాహ్న భోజన విరామ సమయంలో నందలూరు, నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పర్యటించి విద్య, ఉపాధ్యాయ సమస్యలను ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, 10వ తేదీ వచ్చినా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పించన్‌దారులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మన రాష్ట్ర ఆర్థికవృద్ధి రేటు దేశ వృద్ధిరేటుకన్నా ఎక్కువగా ఉంటే మరి జీతాలు ఇవ్వడంలో లేదే? అని ఇది పూర్తిగా కక్ష్యసాధింపు చర్య అని అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పట్టనట్లు వ్యవహరించడం సరికాదని, పెండింగ్ డిఎలు, అరియర్స్, పిఎఫ్, ఎపిజిఎల్ఐసి లోన్ల మొత్తాలు, సరెండర్ లీవు మొత్తాలు ఒక సంవత్సరం పైగా చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు పెంచిన పదవివిరమణ వయస్సు 62 సంవత్సరాలుగా ఉత్తర్వులను అమలుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుబ్రమణ్యం, రాష్ట్ర నాయకులు, ఎస్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లం అశోక్‌కుమార్, జిల్లా కౌన్సిలర్ రౌఫ్‌బాషా, మోహన్‌రాజు, కన్వీనర్‌లు, మండల అధ్యక్షులు లీలాకృష్ణయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు రైల్వే సమస్య కేంద్రం దృష్టికి తీసుకెళతాం

నందలూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

నందలూరు రైల్వే సమస్యలను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని బిజెపి ప్రధానకార్యదర్శి సత్యకుమార్ అన్నారు. శుక్రవారం ఆయనను కలిసి నందలూరు ఐకెపిఎస్ నాయకులు మస్తానయ్య, విశ్వనాథ్‌లు కలిసి గతంలో రైళ్లు నిలుపుదల కొరకు బిజెపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సభ్యులు సాయిలోకేష్, బిజెపి మైనార్టిమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షబ్బీర్‌అలీలకు మండల నాయకులు విన్నవించుకోగా వారు స్పందించి కేంద్ర రైల్వేమంత్రిని కలిసి నందలూరులో హరిప్రియ, తిరుమల ఎక్స్‌ప్రెస్‌లను అధికారికంగా నిలుపుదల చేయడం జరిగిందని, కొన్నిరోజులకే వాటిని అధికారులు రద్దు చేయడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి..

- జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రారంభం
- హెల్మెట్ లేని కేసులు 301, సీట్ బెల్ట్ ధరించని వారిపై 13 కేసులు
- ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. శుక్రవారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ పరిధిలో రహదారి భద్రతా వారోత్సవాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 314 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 301 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 13 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

## ఎన్నికల కోడ్ అమలు



దువ్వూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలో స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఈనెల 16న విడుదల చేయనున్నందున మండల కేంద్రమైన దువ్వూరు గ్రామ సచివాలయాల పరిధిలోనూ ఎన్నికల కోడ్ నిబంధనలు అమలు చేస్తున్నట్లు తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డిలు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు దువ్వూరులో, గ్రామాల్లో ఉన్న వివిధ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో తొలగించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు వేయించారు. విగ్రహాలు కనపడకుండా చూశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మార్చి 13న జరిగే పోలింగ్‌కు గాను దువ్వూరు జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన 2 పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. ఒకటి పట్టభద్రులకు, రెండవది నియోజకవర్గ ఉపాధ్యాయులకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ప్రభుత్వ, పాఠశాలల్లో ప్రచారం చేయరాదని తెలిపారు. ఎన్నికల నిబందనలు అతిక్రమిస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జాన్సన్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్లకు ఉచిత విద్యుత్ మంజూరు చేయడం శుభసూచకం



సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా

మైనారిటీ యువనాయకులు వేంపల్లె బావాజీ

పీలేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

పేదబడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న గృహాలు మంజూరు చేసి రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తుండటం శుభసూచకం అని పూర్తైన పక్కా గహాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అని పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, మైనారిటీ యువనాయకులు వేంపల్లె బావాజీలు ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మైనారిటీలకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక రకమైన ఉన్నత పదవులలో స్థానం కల్పించి ప్రత్యేకమైన గౌరవం కల్పించడం సీఎం జగన్‌కే దక్కిందని అదేవిధంగా పార్టీల కతీతంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేదకు జగనన్న కాలనీల ద్వారా ఇళ్లు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అని పీలేరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో నియోజకవర్గం కేంద్రం పీలేరులో ఇప్పటికే వేల సంఖ్యలో పక్కా గహాలు మంజూరు చేయడం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో ఎంపీ మిథున్‌రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కషితో ఏపీఐఐసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి అభ్యర్థనతో మంజూరు చేసి గహాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేసి కాలనీలో కావలసిన వసతులకు రోడ్లు , మంచినీరు ఇప్పటికే కల్పించిన విషయం తెలిసిందే. అయితే విద్యుత్ చార్జీలు భరించలేక అనేకమంది పేదలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన సీఎం జగన్ జగనన్న కాలనీలో ఉచిత విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయడం వైసీపీకే దక్కిందని వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఏది ఏమైనప్పటికి జగనన్న కాలనీలకు మహర్ధశ రాబోతుందని వారు తెలిపారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగింపు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

జవహర్ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు నమోదు చేసుకొనేందుకు ఈనెల 15 వరకు గడువు పొగిస్తూ నవోదయ విద్యాలయ కమిటి శుక్రవారం ప్రకటన జారీ చేసింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని నవోదయ విద్యాలయ సమితి కోరింది. దరఖాస్తుల ఆన్‌లైన్ కరెక్షన్ విండో ఈనెల 16, 17 తేదీల్లో తెరబడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్య, క్రీడలను సమానంగా చూసుకోవాలి

### కోడూరు క్రీడల పట్ల మంత్రి అసంతృప్తి - ప్రొటోకాల్ తెలియదా?

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

సమాజంలోని విద్యార్థులు విద్యను, క్రీడలను సమాన స్థాయిలో తీసుకొని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరాలని రాష్ట్ర టూరిజంశాఖమాత్యులు ఆర్‌కె రోజా అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని మాధవరంపోడు క్షత్రియ వాలీబాల్ అసోసియేషన్‌వారు ఏర్పాటు చేసిన క్రీడలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి క్రీడల్లో ఉన్నతస్థాయికి వెళ్లేవారికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తున్నదని, క్రీడల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని రాష్ట్రానికి చక్కటి పేరును, ఆత్మ సంతృప్తిని పెంపొందించుకోవచ్చునని అన్నారు. క్రీడల ద్వారా దేహదారుధ్యమేకాకుండా ఉద్యోగాల్లో కోటాను కూడా సంపాదించుకోవచ్చునని, మరీ ముఖ్యంగా క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడ చేరుకొని దేశానికే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవచ్చునని, శాప్ దా ్వరా ఎంపికైన క్రీడాకారులకు ఖర్చులకు, విద్య, ఉపాది తదితర ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ కల్పిస్తున్నదని అందుకు ముఖ్యమంత్రి సాయశక్తులా చేయూతనిస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో క్రీడాకారుల ద్వారా ఎంతో రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అదేవిధంగా రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలు అన్నిరంగాల్లో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని, బాల్యదశ నుంచి చిన్నారులకు తల్లిదండ్రులు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు క్రీడాశాఖ మాత్యులు ఆర్‌కె రోజా, రైల్వేకోడూరుశాఖ శాసనసభ్యులు వాలీబాల్ ఆడి పాల్గొన్న క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం



క్రీడాకారులను మంత్రి రోజాకు పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల

పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, క్రీడాకారులను క్షత్రియ సంఘం నాయకులు ఆదిరాజు వేణుగోపాల్‌రాజు, ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి రాష్ట్ర నాయకులు ముప్పాల హేమనవర్మ, వైసిపి నాయకులు ముద్దలూరు సుబ్బరామరాజు, సుదర్శన్‌రాజు, సర్పంచ్, మల్లు క్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, మాజీ సర ్పంచ్ కంచిరాజు రామరాజు, కంచిరాజు రవి, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అదేవిధంగా క్రీడల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి రోజా ఆర్‌కె రోజా ఏర్పాట్ల పట్ల, ప్రొటోకాల్ పట్ల అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## అప్పులపై మోదీ ప్రసంగం హాస్యాస్పదం



వేంపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

అప్పుల గురించి, ఆర్థిక క్రమశిక్షణ గురించి ప్రధాని నరేంద్రమోదీ గురువారం పార్లమెంట్‌లో చేసిన ప్రసంగం హాస్యాస్పదం అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకినట్లు మోదీ వైఖరి ఉందని ఆయన అన్నారు. మితిమీరిన అప్పులతో అనర్థం.. పొరుగుదేశాలనైనా చూసి నేర్చుకోండి.. రాజకీయ ప్రయోజనాల కోసం భావి తరాల భవితను బలి చేయవద్దు. రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ఆర్థిక ఆరోగ్యంతో ఆడుకోవద్దు అని ప్రధాని మోదీ రాష్ట్రాలకు హితబోధ చేస్తూ హెచ్చరించారన్నారు. ఇదే సూత్రం కేంద్ర ప్రభుత్వానికి వర్తిస్తుందని, అది అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## ఎస్‌కేఆర్ఎస్‌కేఆర్ కళాశాలపై మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన

కడప, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

ఎస్‌కెఆర్ఎస్‌కెఆర్ ప్రభుత్వ కళాశాలలోని మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈరోజు క్షేత్ర పర్యటనలో భాగంగా పులివెందల నందుగల జినోమిక్స్ కార్ల్ ప్రైవేట్ లిమిటెడ్ ను విద్యార్థులు సందర్శించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి సుబ్బలక్ష్మి మాట్లాడుతూ క్షేత్ర పర్యటనల ద్వారా ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతారని విద్యార్థులలో శాస్త్ర సాంకేతికతను పెంపొందించవచ్చు అని తెలియజేశారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థులు అధునాతన పరిశోధనా విధానాలు తెలుసుకోవటానికి విద్యార్థులలో పరిశోధనల వైపు ఆసక్తిని పెంపొందించడానికి క్షేత్ర పర్యటనలు ఉపయోగపడతాయని తెలియజేశారు. మానవా, వివిధ జంతువులలో వ్యాధులు గుర్తించే విధానాలు మరియు నిర్ధారించే పరికరాల విధానాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా విద్యార్థులు సంతోషించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లావీన మరియు మైక్రో బయాలజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవీ మాతకు వైభవంగా విశేష పూజలు



ప్రత్యేక అలంకారంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు.అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు.

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు అన్నదానం సుబ్రమణ్యం మంత్రోచ్చరణల మధ్య వాసవీ అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలను శాస్రోక్తంగా నిర్వహించారు. పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో వాసవీ మాతాను దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారి గుడి ఉత్సవ కార్యక్రమాన్ని పలువురు భక్తుల మధ్య నిర్వహించారు. భక్తాదులందరికీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**కనక దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు :**

పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన కనక దుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, సబ్ జైల్ సూపరింటెండెంట్ పి.శ్రీహరి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, దరిశి సుబ్బరాజా, వడ్లపూటి నాగభూషణంతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజామునే వివిధ రకాల ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సీఎంకు నాయీబ్రాహ్మణుల ధన్యవాదాలు



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాలలో నియమించబడే పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు పాలక మండలి సభ్యులుగా సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తూరు గురుస్వామి, వాయిద్య విభాగం ప్రధాన కార్యదర్శి ఎగువగడ్డ రంగయ్యలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఏపీ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లాల్లోని హిందూ దేవాలయాలలో నియమింపబడే పాలక మండలిలో సముచిత స్థానం కల్పించేందుకు వీలుగా జీవో నెంబరు 50ని విడుదల చేయించిన ముఖ్యమంత్రికి తాము సర్వదా రుణ పడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 13 నుంచి మక్కేషా వల్లీ ఉరుసు ఉత్సవాలు



దువ్వూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో ఉన్న శ్రీహజరత్ సయ్యద్ మక్కేషా వల్లీ ఉరుసు ఉత్సవాలు ఈనెల 13, 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 13న పక్కీర్ల మేళతాళాలతో పూల చాందినీ, గంధం ఉంటుందన్నారు. 14న ఉరుసు సందర్భంగా విద్యుత్తు దీపాలతో అలంకరించి దీపదూప అలంకరణ కార్యక్రమాలుంటాయని అలాగే జెండా ఊరేగింపు కూడా నిర్వహిస్తామన్నారు. 15న తహలే ఫాతెహా కార్యక్రమం ఉంటుందన్నారు. 14 ఉరుసు సందర్భంగా దర్గాకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉరుసు ఉత్సవాలలో ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## జేసీని కలిసిన ఏపీ ఎన్జీవో సంఘం నేతలు



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌సాయికాంత్ వర్మను ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామ సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు హీరామియాలు కలిసి వినతిపత్రం సమర్పించారు. 2వ విడతలో గ్రామ వార్డు సచివాలయాలలో రెండేళ్లు ఉద్యోగం పూర్తయిన వారికి ప్రొహిబిషన్ డిక్లేర్ చేయాలని కోరారు. అలాగే సచివాలయం ఉద్యోగులకు హెచ్ఎస్ వర్తింపజేయాలని కోరామన్నారు. రెండేళ్లు పూర్తియిన సచివాలయం ఉద్యోగులకు ప్రొహిబిషన్ డిక్లేర్ చేసినట్లు జేసీ పేర్కొన్నారు. కానీ వారు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి రవికుమార్, కడప యూఎల్‌బీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ ట్రెజరర్ ఎం.ఎస్.లక్ష్మయ్య పాల్గొన్నారు.